ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రస్తుత ప్రపంచంలో ఏ సంక్షోభమూ ఒకే ప్రాంతానికి పరిమితం కాదని, మహమ్మారులు, వాతావరణ విపత్తులు నిరూపించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

2. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా బ్రిక్స్ దేశాలు ఆమోదించిన న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రశంసించింది.

3. పశ్చిమ బెంగాల్‌లోని తూర్పు మేదినిపూర్ జిల్లాలో డీఆర్డీఓ ఆయుధ, క్షిపణి పరీక్షా కేంద్రం ఏర్పాటు కానుంది.

4. మూడు మ్యాచ్‌ల T20 క్రికెట్ సిరీస్ లో భాగంగా మొదటి మ్యాచ్ ఈరోజు ఢిల్లీలో భారత్, ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య జరుగుతుంది.

-----------------------------

**BRICS SUMMIT**

ప్రస్తుత ప్రపంచంలో ఏ సంక్షోభమూ ఒకే ప్రాంతానికి పరిమితం కాదని, మహమ్మారులు, వాతావరణ విపత్తులు, సరఫరా గొలుసు అంతరాయాలు నిరూపించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సును ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. పటిష్టత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత అనే అంశంపై జరిగిన సదస్సులో, సవాళ్లను సకాలంలో గుర్తించడం, వాటికి సంసిద్ధం కావడం, తక్షణ చర్యలు తీసుకోవడం ప్రాముఖ్యతను మోదీ ప్రస్తావించారు. అంటువ్యాధుల నివారణ, ప్రతిస్పందన

కోసం 'బ్రిక్స్ ఇంటిగ్రేటెడ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్'పై ఏకాభిప్రాయం కుదిరిందని తెలిపారు. ఇందు కోసం మార్గదర్శకాలు రూపొందించామని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

**S/B PM**

సాంకేతికత కీలక ఖనిజాల దుర్వినియోగం ప్రగతికి ఒక అవరోధంగా మారుతుందని మోదీ హెచ్చరించారు. సాంకేతికతను స్వీకరించడంలో బ్రిక్స్ దేశాలు సమ్మిళితత్వానికి అధిక ప్రాధాన్యతనిచ్చాయని మోదీ తెలిపారు. నగరాల మధ్య ఉత్తమ విధానాలను పంచుకోవడానికి వీలుగా 'బ్రిక్స్ అర్బన్ మొబిలిటీ హబ్'ను ఏర్పాటు చేశారు. స్మార్ట్ గ్రిడ్‌లు, శక్తి నిల్వ కోసం తాము ఒక 'బ్రిక్స్ డిజిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేశామని, ఇది స్వచ్ఛమైన ఇంధన వ్యవస్థలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదపడుతుందని మోదీ తెలిపారు.

**S/B PM**

గ్లోబల్ సౌత్ అవసరాలను తీర్చడానికి బ్రిక్స్ పరిధిలో అభివృద్ధి చేసిన పరిష్కారాల ప్రయోజనాలు అనుకూలంగా, అందుబాటులో ఉండేలా చేయాలని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**S/B PM**

**NSD**

--------------------------

**FUR. REV. DAY BRICS SUMMIT**

అంతకుముందు సమావేశం ప్రారంభంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బ్రిక్స్ భాగస్వామ్య దేశాల నాయకులకు స్వాగతం పలికారు. వీరిలో మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, వియత్నాం ప్రధాని లెమిన్ హంగ్, సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ఉన్నారు. ఈ సమావేశం ముగిసిన తర్వాత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కజాస్తాన్ అధ్యక్షుడు కాస్సిమ్-జోమార్ట్ టోకాయెవ్, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్. మార్కోస్ జూనియర్, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తాహ్

ఎల్-సిసి, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా, బురుండి అధ్యక్షుడు ఎవరిస్టే ఎండాయిషిమియేతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు.

**NSD**

-------------------------

**WHO NEW DELHI DECLARATION**

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా బ్రిక్స్ దేశాలు ఆమోదించిన న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రశంసించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ గెబ్రెయేసస్ మాట్లాడుతూ, పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థలు, పాథోజెన్ యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్ అనెక్స్‌పై మహమ్మారి ఒప్పందానికి సంబంధించి చర్చలు విజయవంతంగా ముగియడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్షయవ్యాధిని అంతం చేయడానికి, ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి, డిజిటల్ హెల్త్, సాంప్రదాయ వైద్యం, అందరికీ ఆరోగ్యాన్ని అందించడానికి బ్రిక్స్ దేశాలు చేస్తున్న ప్రయత్నాలను కూడా గెబ్రెయేసస్ ప్రశంసించారు. సదస్సులో తనకు లభించిన ఘన స్వాగతం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

-------------------------

**FM MEETING IRAN MINISTER**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు న్యూఢిల్లీలో ఇరాన్ ఆర్థిక, వ్యవహారాల మంత్రి సయ్యద్ అలీ మదానిజాతెతో సమావేశమయ్యారు. బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నందుకు, ఆర్థిక రంగానికి సంబంధించి ఫలవంతమైన చర్చలు జరిపినందుకు సీతారామన్ ఇరాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక వృద్ధికి సంబంధించిన అంశాలపై, అలాగే పరస్పర ప్రయోజనాలున్న రంగాల్లో సహకారానికి ఉన్న అవకాశాలపై ఇరువురు నేతలు అభిప్రాయాలను పంచుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

## India weapon - missile testing

పశ్చిమ బెంగాల్‌లోని తూర్పు మేదినిపూర్ జిల్లా జున్‌పుట్ తీర ప్రాంత గ్రామంలో మరో ఆయుధ, క్షిపణి పరీక్షా కేంద్రం ఏర్పాటు కానుంది. రాష్ట్రంలో ఆయుధ, క్షిపణి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ప్రతిపాదనను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ఆమోదించారు. ఇది పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి ఒక పెద్ద ప్రాజెక్ట్ అవుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఒడిశాలోని చందీపూర్ కేంద్రాలు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపాదిత పరీక్షా కేంద్రం తర్వాత, జున్‌పుట్‌లో ప్రతిపాదిత పరీక్షా కేంద్రం DRDOకు మూడవ ప్రధాన కేంద్రంగా మారుతుంది.

**NSD**

-------------------------

## SHAH-JATINDRANATH

స్వాతంత్ర్య సమరయోధుడు జతీంద్రనాథ్ దాస్ వర్ధంతి సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ఆయనకు నివాళులర్పించారు. అతి పిన్న వయస్సులోనే జతీంద్రనాథ్ దాస్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాట మార్గాన్ని ఎంచుకున్నారని అమిత్ షా తెలిపారు. జైలు చిత్రహింసలు కూడా ఆయన సంకల్పాన్ని సడలించలేవని పేర్కొన్నారు. జైళ్లలో స్వాతంత్ర్య సమరయోధుల పట్ల జరుగుతున్న అమానుష ప్రవర్తనకు నిరసనగా ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష దేశభక్తికి, సాహసానికి ప్రతీకగా నిలుస్తుందని మంత్రి చెప్పారు.

**NSD**

-------------------------

## CRICKET - IND-AFG T20I

భారత్, ఆఫ్ఘనిస్తాన్ ల మూడు మ్యాచ్‌ల పురుషుల T20 అంతర్జాతీయ క్రికెట్ సిరీస్ లో భాగంగా మొదటి టీ20 మ్యాచ్ ఈరోజు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతుంది. ఈ

మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. రెండవ టీ20 మంగళవారం, చివరి మ్యాచ్ గురువారం జరుగుతుంది. టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, వైస్ కెప్టెన్‌గా తిలక్ వర్మ భారత జట్టుకు నాయకత్వం వహించనున్నారు. పేస్ బౌలింగ్ లో జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, యశ్ ఠాకూర్ ఉన్నారు. యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి కూడా ఈ జట్టులో చోటు దక్కింది.

**NSD**

-------------------------

**CRICKET-T20 ASIA CUP**

దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల టీ20 ఆసియా కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో భారత్ ఈరోజు శ్రీలంకతో తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఏడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్, గ్రూప్ A లో మూడు విజయాలతో అగ్రస్థానంలో నిలిచింది, సెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను భారత్ 40 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. శ్రీలంక కూడా తమ గ్రూప్ మ్యాచ్‌లన్నింటిలోనూ గెలిచి, సెమీఫైనల్‌లో పాకిస్థాన్‌ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది.

**NSD**

-------------------------

**ANTHROPIC CEO-AI**

వేగంగా వృద్ధి చెందుతున్న కృత్రిమ మేధ సాంకేతికతను పరిమితంగా వినియోగించాలని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పిలుపునిచ్చారు. సాంకేతికతకు అనుగుణంగా భద్రతా చర్యలు తీసుకోవడానికి సమయం పడుతుందని ఆయన అన్నారు. ప్రతిష్టమైన భద్రతా చర్యలు చేపట్టకపోతే కేవలం ఆరు నుండి 12 నెలల్లోగా ఏఐ ఒక సాంకేతికత రంగంలో పూర్తిగా నాయకత్వం వహించి , పెను మార్పులకు దారి తీస్తుందని , ఏఐ దుర్వినియోగ అవకాశలు పెరుగుతాయని అమోడెయ్ హెచ్చరించారు. ఏఐ అభివృద్ధి కొనసాగాలని, కానీ ప్రమాదాలు

తీవ్రమైనవని, వాటిని పరిష్కరించడానికి కంపెనీలకు, ప్రభుత్వాలకు సమయం అవసరమని ఆయన అన్నారు. ఓపెన్ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్, ఎక్స్ఏఐ అధిపతి ఎలాన్ మస్క్ ఈ పిలుపుకు మద్దతు తెలిపారు. సైబర్‌దాడులు, నిఘా , జీవాయుధాలకు దోహదపడే పరిశోధనలతో సహా ప్రమాదకర మైన కార్యకలాపాల కోసం తమ వ్యవస్థను ఉపయోగించే ప్రయత్నాలను ఇప్పటికే తాము అడ్డుకున్నామని ఆంత్రోపిక్ సంస్థ తెలిపింది.

**NSD**

-------------------------

**IMD - WEATHER**

గుజరాత్ లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మధ్యప్రదేశ్, సౌరాష్ట్ర, కచ్‌లలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ తెలిపింది. కోస్తా ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, చండీగఢ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD పేర్కొంది. బీహార్, జార్ఖండ్ , అండమాన్ నికోబార్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

**NEPAL FLOOD TOLL**

నేపాల్‌లో ఆకస్మిక వరదల కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 1,386కు పెరిగింది. వరద ప్రభావిత ఎనిమిది జిల్లాల నుంచి మరిన్ని మృతదేహాలను వెలికితీశారు. గత నెల 26వ తేదీన నేపాల్-టిబెట్ సరిహద్దు సమీపంలో మంచు-రాతి హిమపాతం కారణంగా సంభవించిన ఈ వరదలు, ఉత్తర ,మధ్య నేపాల్‌లోని పట్టణాలు, గ్రామాలను ధ్వంసం చేశాయి.

**NSD**

-------------------------

**SANT::LAXMI DP-I**
**13.09.2026**

**BRICS SUMMIT (1200)**

**Prime Minister Narendra Modi today said pandemics, climate disasters and supply chain disruptors have demonstrated that in today's inter connected world, no crisis remains confined to a single region. Addressing the open session of BRICS Summit at Bharat Mandapam in New Delhi, Mr Modi said BRICS nations have therefore placed special emphasis on enhancing resilience among the grouping. In the session on Resilience, Innovation, Cooperation and Sustainability, Mr Modi also emphasised on timely identification of challenges, preparation for them, and taking immediate action. He said that a consensus has been reached on a 'BRICS Integrated Early Warning System' for the prevention of and response to infectious diseases. He added that Early Warning Data Integration Guidelines have been formulated for disaster management".**

**S/B PM**

**Mr Modi cautioned that weaponisation of technology and critical minerals can become a hurdle for progress. He said BRICS nations have stressed on inclusivity in adoption of technology.**

**S/B PM MODI**

**Prime Minister Modi further stated that an initiative has been proposed to establish the BRICS-MSME Cooperation Portal to connect small enterprises with knowledge, finance, and new markets.**

**The BRICS Urban Mobility Hub has been established to facilitate the sharing of best practices among cities.**

**Mr Modi said they have set up a BRICS Digital Center of Excellence for smart grids and energy storage, which will help make clean energy systems more reliable, efficient, and accessible. Prime Minister said that the benefits of solutions developed within BRICS should be made adaptable and accessible**

**to meet the needs of the Global South.**

**Mr Modi further stated that the BRICS Logistic Supply Chain Cooperation Framework will help make supply chains more reliable and resilient. Under the umbrella of innovation, the BRICS Incubator Network will connect startups and incubators. Prime Minister said India has proposed the BRICS Startup Innovation Fund to promote innovative and scalable solutions. He added that the BRICS Network on Digital Agriculture will create new opportunities for farmers. Through this initiative, AI, geospatial technology, and digital public infrastructure will be aligned with the actual needs of farmers.**

**Prime Minister noted that the trust of Global South nations in BRICS has grown, because their voices are heard, and their experiences are respected. He opined that the strength of BRICS lies in diversity and cooperation.**

Earlier, Prime Minister Modi welcomed leaders of BRICS Partner Countries on the second and last day of the Summit. They include Prime Minister of Malaysia Anwar Ibrahim, Vietnam Prime Minister Le Minh Hung, Foreign Minister of Saudi Arabia Faisal bin Farhan and UN Secretary General Antonio Gutteres. The leaders later posed for a family photo. The ten partner countries of BRICS are Belarus, Bolivia, Kazakhstan, Cuba, Malaysia, Nigeria, Thailand, Uganda, Uzbekistan and Vietnam.

After the conclusion of the session, Prime Minister Narendra Modi will hold bilateral meetings with President of Kazakhstan Kassym-Jomart Tokayev, President of the Philippines Ferdinand R. Marcos Jr, President of Egypt Abdel Fattah El-Sisi, President of South Africa Cyril Ramaphosa and President of Burundi Evariste Ndayishimiye. He will also hold meetings with Vice President of Nigeria Kashim Shettima and Vice President of Uganda Jessica Alupo. The Summit is being held under India’s BRICS chairship, with the theme, Building for Resilience, Innovation, Cooperation and Sustainability.

**<>BRICS TEAM/MAIL/1139 HRS.**

**SANT::LAXMI DP-I**
**13.09.2026**

**WHO NEW DELHI DECLARATION**

The World Health Organisation (WHO) has praised the New Delhi Declaration adopted by the BRICS nations during the BRICS Summit 2026. In a social media post, the Director General of the World Health Organisation Tedros Adhanom Ghebreyesus appreciated the commitment to universal health coverage, resilient health systems, successful conclusion of negotiations on the Pathogen Access and Benefit Sharing Annex to the Pandemic Agreement. Mr Ghebreyesus also praised the efforts of BRICS countries to end Tuberculosis (TB), strengthen the health workforce, digital health, integrate traditional medicine, and deliver health for all. He also expressed gratitude towards Prime Minister Narendra Modi for the warm welcome at the summit.

**BRICS TEAM/MAIL/1146 HRS.**

**India weapon and missile testing**

India will get another weapon and missile testing range in Bengal's Junput coastal village in Purba Medinipur district. West Bengal Chief Minister Suvendu Adhikari has approved Defence Research and Development Organisation's (DRDO) proposal to set up weapon and missile testing range in the state. The Chief Minister said, this will be a big project for West Bengal's development. The proposed testing range in Junput will be the third major hub for DRDO after the Chandipur sites in Odisha and the proposed testing centre in Andhra.

**SANT::LAXMI DP-I**
**13.09.2026**

**FUR. REV. DAY BRICS SUMMIT**

Prime Minister Narendra Modi today welcomed leaders of BRICS Partner Countries on the second and last day of 18th BRICS Summit at

Bharat Mandapam in New Delhi. They include Prime Minister of Malaysia Anwar Ibrahim, Vietnam Prime Minister Le Minh Hung, Foreign Minister of Saudi Arabia Faisal bin Farhan and UN Secretary General Antonio Gutteres. **After posing for family photos, the leaders are participating in the session based on Resilience, Innovation, Cooperation and Sustainability: Shaping the Future for Inclusive Global Growth.**

The ten partner countries of BRICS are Belarus, Bolivia, Kazakhstan, Cuba, Malaysia, Nigeria, Thailand, Uganda, Uzbekistan and Vietnam. After the conclusion of the session, Prime Minister Narendra Modi will hold bilateral meetings with President of Kazakhstan Kassym-Jomart Tokayev, President of the Philippines Ferdinand R. Marcos Jr, President of Egypt Abdel Fattah El-Sisi, President of South Africa Cyril Ramaphosa and President of Burundi Evariste Ndayishimiye. He will also hold meetings with Vice President of Nigeria Kashim Shettima and Vice President of Uganda Jessica Alupo. The Summit is being held under India's BRICS chairship, with the theme, Building for Resilience, Innovation, Cooperation and Sustainability.

**<>BRICS TEAM/MAIL/1044 HRS.**

**SANT::LAXMI DP-I**
**13.09.2026**

**FM MEETING IRAN MINISTER**

Finance Minister Nirmala Sitharaman today met the Iranian Minister of Economic Affairs and Finance , Seyed Ali Madanizadeh, in New Delhi. Ms Sitharaman thanked Iran for its participation in the BRICS Summit and its productive engagement in the deliberations in the Finance Track. The Ministry of Finance informed that during the meeting, both sides exchanged views on issues related to economic growth and the potential for cooperation in areas of mutual interest.

**<>BRICS TEAM/MAIL/1042 HRS.**

**SHUKLA DP-I**
**13.09.2026**

**SHAH-JATINDRANATH**

Union Home Minister Amit Shah has paid tribute to freedom fighter Jatindranath Das on his death anniversary today. In a social media post, Mr Shah said that even at a young age, Jatindranath Das chose the path of struggle against British rule. The tortures of jail could not shake his resolve. The Minister said that his hunger strike in protest against the inhuman treatment of freedom fighters in jail stands as an example of patriotism and indomitable courage. Mr Shah said Jatindranath Das's sacrifice and martyrdom will forever inspire the people of the country to serve the nation.

**SAKLEN/0922 HRS**

**CRICKET - IND-AFG T20I**

In Men's cricket, India will begin their three-match Twenty20 International series against Afghanistan today at the Arun Jaitley Stadium in Delhi. The first match will start at 7 PM Indian time.The second T20I will be played on Tuesday, followed by the third and final match on Thursday. All three games will be held at the same venue and begin at the same time.T20 captain Shreyas Iyer will lead the Indian side, with Tilak Varma as his deputy. The pace attack includes Jasprit Bumrah, Arshdeep Singh and Yash Thakur.Wicketkeeper-batter Sanju Samson returns to the squad, while spinner Varun Chakaravarthy is also back after recovering from injury. Teenage batter Vaibhav Sooryavanshi has also been named in the team.India have dominated their head-to-head record against Ibrahim Zadran-led Afghanistan, winning eight of their nine T20Is. One match ended without a result.

**CB/BAIG/NET/0403**

**SHUKLA MP-II 13.09.2026**

**CRICKET-T20 ASIA CUP**

In T20 Women's Asia Cup cricket final, India will face defending champions Sri Lanka in Dubai today. The summit clash will begin at 8 PM Indian time. Seven-time champions India reached the final unbeaten, topping Group A with three wins before defeating Bangladesh by 40 runs in the semi-final.

Sri Lanka also secured their spot in the final, winning all three of their group matches before defeating Pakistan by four wickets in the semi-final.

Although India remain the most successful team in Women's Asia Cup history with seven titles, Sri Lanka had previously defeated them in a 2024 title clash, securing their maiden Asia Cup crown.

**CB/BAIG/NET/0408**

**SHUKLA MP-I 13.09.2026**

**IMD - WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red colour warning for heavy to very heavy rainfall with extremely heavy rainfall in Gujarat region today. Weather department said, Madhya Pradesh, West Madhya Pradesh, Saurashtra and Kutch are expected to face heavy to very heavy rainfall. According to IMD, coastal Andhra Pradesh, Rajasthan, Haryana, Punjab, Chandigarh, Uttarakhand, west Bengal, Sikkim and parts of north-east are likely to experience heavy rainfall today. Met department said that thunderstorm and lightning conditions will continue in Bihar, Jharkhand and Andaman Nicobar. The weather agency also predicted that Delhi is likely to witness isolated heavy rainfall for the next five days.

Meanwhile, Kerala and Mahe are expected to face hot and humid weather conditions today.

**ANTHROPIC CEO-AI**

Anthropic CEO Dario Amodei has called for the artificial intelligence industry to slow its rapid development, saying safety measures need time to catch up with the technology. Mr Amodei warned that without stronger safeguards, AI could, within six to 12 months, become capable of leading a swarm that could potentially take over the internet, among other risks. He said AI development should continue, but the risks are serious and companies and governments need time to address them.OpenAI CEO Sam

Altman and xAI chief Elon Musk have backed the call. Mr Altman said OpenAI would adopt one of Mr Amodei's proposed safety measures, while Mr Musk said, Dario is right.The warning comes amid growing concerns over the potential misuse of AI. Anthropic recently said it had blocked attempts to use its models for malicious activities, including cyberattacks, surveillance and research that could contribute to biological weapons.

**NEPAL FLOOD TOLL**

In Nepal, the death toll from flash floods has risen to 1,386, with more bodies recovered from eight affected districts.The floods, triggered by an ice-rock avalanche near the Nepal-Tibet border on 26th of the last month, devastated towns and villages in northern and central Nepal.According to the National Disaster Risk Reduction and Management Authority, 104 of the recovered bodies have so far been identified and handed over to families. Around 5,130 people are still reported missing.Security forces continue search and rescue operations. More than 13,700 people have been rescued so far, while 339 people are undergoing treatment in hospitals.

Meanwhile, over 3,700 people are staying in temporary shelters across Rasuwa, Nuwakot and Dhading districts.